## చెరువులో ఈతకు దిగి..

దుండిగల్, మార్చి 30: చెరువులో ఈతకు వెళ్లిన ఓ వ్యక్తి నీటమునిగి మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కర్ణాటకకు చెందిన కల్పన, హన్మంత్(22) దంపతులు. నగరానికి వలసవచ్చి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలోని గుడిసెల్లో నివాసముంటున్నారు. దంపతులు ఇద్దరు కూలీపనులు చేస్తూ జీవిస్తున్నారు. శనివారం ఉదయం దంపతులిద్దరూ బాచుపల్లిలోని చైరుని చెరువు వద్ద స్నానం చేసేందుకు వెళ్లారు. అప్పటికే మద్యం సేవించిన హన్మంత్ చెరువులోకి దిగి ఈదేందుకు ప్రయత్నించాడు. అతనికి ఈత రాకపోవడంతో హన్మంత్ నీటిమునిగి గల్లంతయ్యాడు. అయితే కండ్ల ముందరే భర్త చెరువులో మునిగిపోవడంతో కల్పన రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో గాలించగా, సాయంత్రం 6 గంటలకు మృతదేహం లభించడంతో పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది. కాగా మృతుడికి రెండేండ్ల కొడుకు ఉన్నాడు. కల్పన సైతం దివ్యాంగురాలు కావడం చూపరులను కంట తడిపెట్టించింది.

# రూ.2.93 కోట్ల నగదు సీజ్

### 1545.76 లీటర్ల మద్యం స్వాధీనం

### జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ వెల్లడి

సిటీబ్యూరో, మార్చి 30 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఎంపీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. ఇప్పటి వరకు రూ.2కోట్ల 93లక్షల 46వేలతోపాటు రూ.52లక్షల విలువ జేసే ఇతర వస్తువులను సీజ్ చేశామని చెప్పారు. శుక్రవారం ఉదయం 6 నుంచి శనివారం ఉదయం 6 గంటల మధ్య రూ.6లక్షల 47వేల 500 నగదును, రూ.50వేల విలువ జేసే ఇతర వస్తువులు, 28.29 లీటర్ల మద్యం సీజ్ చేశామని వివరించారు. నగదు, ఇతర వస్తువులపై 8 ఫిర్యాదులు వచ్చాయని, అన్నింటినీ పరిష్కరించామని చెప్పారు. 7గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ నాటి నుంచి ఇప్పటి వరకు 1545.76 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని వివరించారు. 115 కేసులు నమోదు చేసి 116 మందిని అరెస్ట్ చేసినట్టు రొనాల్డ్ రాస్ వెల్లడించారు.



### వాహనాల తనిఖీలో 5లక్షల నగదు సీజ్

కవాడిగూడ, మార్చి 30: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.5లక్షలు పట్టుకున్నట్టు దోమలగూడ పోలీసులు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వివరాల ప్రకారం.. గాంధీనగర్ డివిజన్ ఏసీపీ వై.మొగిలయ్య నేతృత్వంలో హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లో వాహనాలను తనిఖీ చేశారు. బర్కత్‌పురకు చెందిన విజయ్ భాస్కర్ వ్యాపారి వద్ద రూ.5లక్షలు పట్టుకున్నట్టు తెలిపారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో డీఐ వరప్రసాద్, ఎస్సై కె.శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

### హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ తరుణ్‌జోషి



పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానిస్తున్న నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, మార్చి 30 (నమస్తే తెలంగాణ): ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, ప్రజా రక్షణ విషయంలో తమ ఆరోగ్యాలను లెక్క చేయకుండా పోలీసులు పనిచేస్తారని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నగర పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న 29 మంది సిబ్బంది పదవి విరమణ పొందారు. శనివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని సీపీ సన్మానించారు.

### బెనిఫిట్స్ అందజేత..

సమావేశంలో సిటీ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ క్యాలెండర్-2024ను సీపీ ఆవిష్కరించారు. అనంతరం విశ్రాంత సిబ్బందికి సొసైటీ నుంచి రావాల్సిన బెనిఫిట్స్‌ను అందజేశారు. ఇందులో ముగ్గురు అదనపు ఎస్పీలు, ఒక ఇన్‌స్పెక్టర్, 7గురు ఎస్సైలు సిబ్బంది ఉన్నారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ పరిమలా హన నూతన్, వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్, సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, జాయింట్ సెక్రటరీ విక్టర్, కోశాధికారి రత్నకుమారి పాల్గొన్నారు.

### రాచకొండలో..

రాచకొండ కమిషనరేట్ పరిధిలో పలువురు సిబ్బంది పదవి విరమణ పొందగా, వారిని కమిషనర్ డాక్టర్ తరుణ్‌జోషి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేసి అధికారులకు అభినందలు తెలిపారు. సిబ్బందికి కోఅపరేటివ్ క్రెడిట్ సొసైటీ బెనిఫిట్స్‌ను సీపీ అందజేశారు. కార్యక్రమంలో సీఏఓ అకౌంట్స్ అధికారి సుగుణ, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి పాల్గొన్నారు.



విశ్రాంత సిబ్బందిని సన్మానిస్తున్న రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్‌జోషి

## జీహెచ్‌ఎంసీ సిబ్బందిపై దాడి.. కేసు నమోదు

బండ్లగూడ, మార్చి 30: ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న వ్యాపారాలను తొలగించాలని జీహెచ్‌ఎంసీ అధికారులు పలుమార్లు వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. అయినా తమకేమి పట్టనట్టు ఉన్నారు. దీంతో రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ సిబ్బంది శుక్రవారం చింతల్‌మెట్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై కొబ్బరి బొండాలను వాహనంలోకి ఎత్తారు. దీంతో సదరు వ్యాపారస్తుడు కొంత మందితో కలిసి సిబ్బంది పై రాళ్లు, కొబ్బరి బొండాలతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రగాయాలు కావడంతో స్థానికులు దవాఖానకు తరలించారు. జీహెచ్‌ఎంసీ డీఈఈ శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు 332, 504 సెక్షన్లలో కేసులు నమోదు చేశారు.

## గొలుసు అపహరణ

బండ్లగూడ, మార్చి 30: ఉదయాన్నే ఇంటిముందు ముగ్గు వేసేందుకు ఉపక్రమించిన వృద్ధురాలి మెడలో గొలుసు ఎత్తుకెళ్లిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఉప్పర్‌పల్లిలో ఉండే నర్సమ్మ శనివారం ఉదయం 5 గంటలకు నిద్రలేచి వాకిట్లో ముగ్గువేసి ఇంట్లోకి వెళ్లింది. అప్పటికే కాపుకాసిన గుర్తుతెలియని మహిళ వృద్ధురాలి మెడలోని రెండు తులాల గొలుసు ఎత్తుకెళ్లింది. దీంతో బాధితురాలు కేకలు వేస్తూ.. స్థానికులకు విషయాన్ని తెలిపింది. కాగా వారు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీజేపీ నేతలను వేధిస్తున్నారు

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): బీజేపీ నేతలే లక్ష్యంగా పోలీసులు వేధిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు ఆరోపించారు. చెంగిచర్ల ఘటనపై వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ డీజీపీ రవిగుప్తాకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. బాధితులను ఓదార్చేందుకు బండి సంజయ్ వెళ్తే పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఎంతవరకు సబబని అన్నారు. సంజయ్ సహా ఇతర నేతలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డీజీపీని కోరారు. బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, జాయింట్ కన్వీనర్ జనార్దన్ గౌడ్, లీగల్‌సెల్ సభ్యులు పవన్ మైత్రేయ, నరేశ్ ఉన్నారు.

## నకిలీ పాస్‌పోర్టు కేసు.. 10 రోజుల కస్టడీకి పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, మార్చి 30 (నమస్తే తెలంగాణ): నకిలీ పాస్‌పోర్టు కేసులో 24వ నిందితుడిగా శ్రీలంక విద్యార్థి అమలాన్ థయాగలాన్ (20)ను 10 రోజుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ సీఐడీ అధికారులు శనివారం 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు ఎదుట పిటిషన్ దాఖలు చేశారు. నిందితుడికి జైలులో నోటీసులు జారీ చేశారు. మిగిలిన వారి వివరాలను సేకరించేందుకు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. నకిలీ సర్టిఫికెట్లతో నకిలీపాస్‌పోర్టు పొంది కెనడా దేశానికి వెళ్లేందుకు నిందితుడు సిద్ధమయ్యా డు. 2020లో నకిలీ పాస్‌పోర్టు పొంది, వీసా ద్వారా కెనడాకు వెళ్లే క్రమంలో ఇమ్మిగ్రేషన్ విచారణలో నకిలీ పాస్‌పోర్టుగా తేలింది. దీంతో సీఐడీ అధికారులు నిందితుడిని అరెస్టు చేశారు. శ్రీలంకకు చెందిన 100మంది నకిలీ పాస్‌పోర్టులను పొందినట్టు విచారణలో నిర్ధారించారు. చెన్నైకి చెందిన ఏజెంట్ల ద్వారా నకిలీ పాస్‌పోర్టులు పొందినట్లు అధికారులు గుర్తించారు.

## మని సర్క్యులేషన్ స్కీమ్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

మణికొండ, మార్చి 30: మని సర్క్యులేషన్ స్కీమ్‌లో మోసపోయి తన ముగ్గురు కొడుకులతోపాటు ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితుడైన జి.తిరుపతిరావును విజయనగరం జిల్లాలో జుడీషియల్ కస్టడీకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నార్సింగి ఏసీపీ రమణగౌడ్, మోకిల ఇన్‌స్పెక్టర్ వీరబాబు శనివారం నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. జి.తిరుపతిరావు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో యూట్యూబ్‌లో పీపుల్స్ ఫౌండేషన్ అనే మని సర్క్యులేషన్ స్కీమ్‌ను చూసి ఆశ పెంచుకున్నాడు. 2022లో తన తండ్రి జీఎన్ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి వెబ్‌సైట్‌ను క్రియేట్ చేశాడన్నారు. అప్పటి నుంచి మని సర్క్యులేషన్ స్కీమ్‌ను కొనసాగిస్తున్నాడని చెప్పారు. డిసెంబర్ 2022లో మృతుడు నీరటి రవికి జీఎస్ఎన్ ఫౌండేషన్ గురించి చెప్పి స్కీమ్‌లో చేర్పించాడు. రవి నుంచి రూ.500 చొప్పున నిందితుడు జి.తిరుపతిరావు సుమారు రూ.13 లక్షలు వసూలు చేశాడన్నారు. కాగా మృతుడు రవి ఇదే స్కీమ్‌ను ఆసరాగా చూపి స్థానికుల నుంచి దాదాపు 2 నుంచి 3 కోట్లు వసూలు చేసినట్లు తెలిసింది. కాగా ఈ స్కీమ్‌కు కేవలం 13లక్షలే ఇవ్వగా మిగతా డబ్బు తన సొంత అవసరాలకు వెచ్చించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ రమణగౌడ్



## రౌడీషీటర్ల డ్రగ్స్ దందా.. ఆరుగురు అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 30 (నమస్తే తెలంగాణ): హాష్ ఆయిల్, గంజాయి డ్రగ్స్ దందా చేస్తున్న రౌడీషీటర్ (జూనియర్ ఆర్టిస్ట్)తో పాటు మరో ఇద్దరు ఇద్దరిని సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ రష్మీ పెరుమాల్ కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌కు చెందిన మియ్యానోల సతీశ్ జూనియర్ ఆర్టిస్ట్. కాగా ఇతనిపై బంజారాహిల్స్‌లో రౌడీషీట్ నమోదైంది. ఇతనికి విశాఖపట్టణంలో ఉన్న వెంకటలింగంతో కలిసి గంజాయి, హాష్ ఆయిల్ కొని అవసరమైన వాళ్లకు విక్రయిస్తున్నాడు. బాలాపూర్‌కు చెందిన రౌడీషీటర్ జిలకర రవి, బంజారాహిల్స్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్, అబ్దుల్ హుస్సేన్‌ను వెంకటరమణకు పరిచయం చేశాడు. వీళ్లంతా కలిసి డ్రగ్స్ దందా చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో సతీశ్, రవి, ఇమ్రాన్లను అరెస్ట్ చేసి వారి నుంచి 5 మిల్లీలీటర్లతో ఉన్న 45 చిన్న బాక్స్‌లు, మూడు గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

### ఆసిఫ్‌నగర్‌లో..

కపిల్‌నగర్‌కు చెందిన అన్సారీ తన స్నేహితులైన టోలిచౌక్‌కు చెందిన అర్యాన్ జెస్సీ, అత్తాపూర్‌కు చెందిన మంజూర్ అహ్మద్‌లతో కలిసి డ్రగ్స్ దందా చేస్తున్నాడు. ఆసిఫ్‌నగర్‌లో ముగ్గురు ఎంఐడీఎంఏ డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా సౌత్‌వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి వీరి నుంచి 2.2 గ్రాముల ఎండీఎంఏ, రెండు బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## చికిత్స పొందుతూ బాలిక మృతి

కీసర, మార్చి 30: ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి పడి మూడేండ్ల బాలిక మృతిచెందిన సంఘటన నాగారం మున్సిపాల్టీ పరిధిలో చోటుచేసుకుంది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. కీసర మండలం నాగారం మున్సిపాల్టీ పరిధిలోని ఈస్టు గాంధీనగర్‌లో ఉంటున్న సాయికుమార్, కనకదుర్గ కూతురు తోషిక భవ్య (3) శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుంచి కిందపడిపోయింది. తలకు బలమైన గాయాలయ్యాయి. తల్లిదండ్రులు వెంటనే చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందిన్నట్లు వైద్యులు ప్రకటించారు. కీసర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



తోషిక భవ్య (ఫైల్)

## బార్ బిల్లు చెల్లింపుపై గొడవ..

బంజారాహిల్స్, మార్చి 30: బార్‌లో మద్యం బిల్లు చెల్లింపు విషయంలో స్నేహితుల మధ్య తలెత్తి.. కత్తులతో దాడులు చేసుకునే వరకూ వెళ్లింది. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్‌కు చెందిన రౌండ్ల సంతోష్ స్విగ్గీ డెలివరీ బాయ్. శుక్రవారం కమలాపురికాలనీలోని మధుశాల బార్‌కు వెళ్లారు. అదేబస్తీకి చెందిన సాయిచౌదరి మరో యువకుడితో కలిసి వచ్చాడు. ముగ్గురు మద్యం తాగారు. రూ.1600బిల్లు చెల్లించాలంటూ సంతోష్ మీద ఒత్తిడి తేగా.. తన వద్ద డబ్బులేదని చెప్పినా వినిపించుకోలేండా ఫోన్ లాక్కుని వెళ్లిపోయారు. దీంతో సంతోష్ తన తల్లికి ఫోన్‌చేసి పిలిపించి బార్ యాజమాన్యంతో మాట్లాడి బయటకు వెళ్లారు. కాగా రాత్రి 7.30కు సాయితో మాట్లాడేందుకు ఎన్‌బీటీనగర్‌లోని ప్రభుత్వ స్కూల్ వద్ద సంతోష్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులు వచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ రాజుకుంది. తమ వెంట తెచ్చుకున్న కత్తులతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. సంతోష్, సాయిచౌదరి శనివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పరస్పరం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హలీంపై తప్పడు ప్రచారం.. కేసు నమోదు

బేగంపేట్, మార్చి 30: ప్యారడైజ్ హోటల్ నుంచి పాడైన హలీం ఇచ్చారంటూ ఓ వ్యక్తి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశాడు. మన్సూర్‌షేక్ బేగంపేట్ ప్యారడైజ్ హోటల్ ఔట్‌లెట్‌లో ఈనెల 25న హలీంను కొన్నా డు. పాచిపోయింది ఇచ్చారంటూ గొడవ చేశాడు. వీడియో సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరిం చాడు. రూ.5వేలు డిమాండ్ చేశాడు. హలీంలో నీళ్లుపోసి.. ఇన్‌స్టాలో పోస్ట్ చేశారంటూ శనివారం ప్యారడైజ్ ఫుడ్ కోర్టు ప్రతినిధి బేగంపేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 174 క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టివేత

అబిడ్స్, మార్చి 30: గుడుంబా తయారీ కోసం వినియోగించే నల్ల బెల్లాన్ని స్టేట్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. శనివారం సాయంత్రం ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్త కమిషనర్ సయ్యద్ యాసీన్ ఖురేషి కేసు వివరాలను వెల్లడించారు. చుడీబజార్ ప్రాంతంలోని సాయిరాం ట్రేడర్స్‌లో పనికిరాని బెల్లాన్ని గుడుంబా తయారీ కోసం నిల్వ చేసి విక్రయిస్తున్నాడనే సమాచారం అందింది. స్టేట్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ (బీ) బృందం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.ప్రదీప్‌రావు తన సిబ్బందితో ఏక కాలంలో దాడులు జరిపి 560 సంచుల్లో ఉన్న 173 క్వింటాళ్ల పనికి రాని నల్ల బెల్లం, వంద కిలోల పటిక లభించిందని తెలిపారు. వెంటనే ఆ దుకాణాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు. కాగా దుకాణం యజమాని శుభంసింగ్ పరారీలో ఉన్నాడు. బెల్లాన్ని కర్నాటక బీదర్ జిల్లా బంగూర్ ప్రాంతంలోని శివశక్తి చక్కెర పరిశ్రమ నుంచి తీసుకు వచ్చి నిల్వ చేస్తున్నారని వివరించారు. ఈ సరుకును రాష్ట్రంలోని గిరిజన తండాలకు తరలించి గుడుంబా తయారీకి వినియోగిస్తున్నారని తెలిపారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్‌రావు ఆయన బృందాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్త కమిషనర్ సయ్యద్ యాసీన్ ఖురేషి అభినందించారు. ఈ సమావేశంలో స్టేట్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ భిక్షారెడ్డి, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.



ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్త కమిషనర్ సయ్యద్ యాసీన్ ఖురేషి


IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
E.P.NO. 320 OF 2022
IN
O.S.NO. 861 OF 2012

BETWEEN:
ACER MOTORS,
(A division of M/s. Krishnaiah Motors Pvt Ltd)
.. DECREE HOLDER/ PLAINTIFF
AND
M/S. UNIQUE AESTHETICS PVT LTD.
... JUDGMENT DEBTOR/ DEFENDANT

To,
M/S. UNIQUE AESTHETICS PVT.LTD., 489, Road No.12, Banjara Hills, Hyderabad - 500 034 Represented by its Managing Director Mr. Ramdev Rao and Director Smt.R.Sri Lakshmi

PUBLIC AUCTION NOTICE

The below Schedule Property belonging to M/s.Unique Inflatables Ltd., which is subsidiary company of Judgment Debtor is put to public auction for realization of the Decreetal amount along with interest as on date of filing of above E.P is Rs. 72,67,872/-. The auction will be held on 22.04.2024 at the Court premises at 10:30 A.M. by the Hon'ble Chief Judge, City Civil Court, At: Hyderabad therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE PROPERTY

(Covered under Registered Sale Deed Dated 15.02.2002 bearing Document No.506/2002 and Registered Sale Deed Dated 27.02.2002 bearing Document No.682/2002) All that the H.No.8-2-686/V/9, Plot No.9 consisting of Ground+First Floor with plinth area of 2000 Sq.Ft, land admeasuring 637 Sq.Yds in Sy.No.129/45 (old) 339 (New) situated at Road No.12, Banjara Hills, Hyderabad and bounded on: NORTH : Plot No.8, SOUTH: Plot No.10, EAST : 80' Wide Road No.12, WEST : Plot No.11 The terms and conditions of the Sale may be ascertained from the Bailiff of the Hon'ble Court.

(BY ORDER OF THE HON'BLE COURT)
P.ACHUTHAM REDDY
VEERA SHIVA KUMAR
Advocates
H.No.1-8-732/16, 1st Floor, Bhagyanagar Junior College Building, Vegetable Market, Nallakunta, Hyderabad-500 044.
Phone: 9848896888



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL



★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

TOURS & TRAVELS



★18/05 - 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు 13 రోll, 22 యాll; ★08/06 - రామేశ్వరం, అరుణాచలం 22 యాll, 10 రోll; ★26/06 - ఢిల్లీ, హరిద్వార్, బద్రీ, కేదార్ 14 రోll; ★07/09 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★25/01/2025 - గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. మీకు కావలసిన యాత్రలకు సంప్రll భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME



★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE



★L.B.Nagar, Chitra Layout, HUDA, Gated Community, 620 Sq.yds. Plot, 80 Ft. Road, Clear Property. 9885271600 / 9182559677. NT-319791

★Gandipet: 900 Sq.yds. Commercial Plot for Sale. West Facing, 30 Ft. Rd., 130 Ft. Road Facing, Clear Property. 9885271600 / 9182559677. NT-319790

★గజం కేవలం 2,500/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్లతో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389. NT-311968

★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

★Shamirpet, Medchal Dist., 194 Sq.Yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA fully Developed Layout. Ph: 9703544199. NT-327976

★యాప్రాల్ బాలాజీ నగర్‌లో తూర్పు ఫేసింగ్, 150 చ॥గ॥ల స్థలం మరియు అందులో నిర్మించిన 2 Asbestors రూములతోసహా అమ్మకం. డైరెక్ట్: 9949954009. NT-311812

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్వా॥రి॥: 9032677876. NT-320389

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజీ ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE



★Flat for Sale: Fully furnished 2BHK 3 yrs. Old East Facing 1050 Sft. with Modular Kitchen including Car Parking Sale at MJ Colony, ECIL. Contact: 7013687894. NT-328952

★Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs, Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE



★దిల్‌సుఖ్‌నగర్ ఏరియాలో 130 గజాల స్థలంలో నిర్మించబడిన ఇండిపెండెంట్ హౌస్ కావలెను. రన్నింగ్ కండిషన్‌లో ఉన్న హాస్టల్ లీజుకు తీసుకోబడును. Ph: 7670882526. NT-327988

★Kuntloor, GVR Colony, Beside Central Nursery, N/F, 2BHK Inde House Sale, All Amenities, 30 Feet Road, 100% Vastu, 70 Lakhs Negot: 8688813460. NT-311809

★Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1 2BHK, +2BHK W/F. 150 yds., 2500 Sft. 1.20 Cr. N/S 175 yds., 2800 Sft. 1.40 Cr. 100%V, Ready to Occ. Ph: 9394837211, 9676621311. NT-599

HOUSE FOR SALE

★పఠాన్ చెరువు దగ్గర ఇంద్రేశంలో 144 చ॥గ॥లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

WANTED

jobs Apply Now!

★Wanted Surveyors. It is not Marketing. Male / Female. Cont: 9492668282. NT-32787

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

★Experienced Supervisors Needed. 1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663. NT-10287-All

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, PADMA MANNE (Old Name), Residing at H.No. 2-34/P, 6NP, 7SP, Thirumala Township, Patiguda, Ranga Reddy Dist., Hyderabad, Telangana-501 510, have Changed My Name from PADMA MANNE to ELIZABETH MATHERI (New Name), W/o. Venkateshwar Rao Manne in all My Records. NT-56683

★I, JUVERIA AHMED, D/o. Ahmed Bin Naser Lahji, R/o. H.No. 18-10-38/F/15/A, Barkas, Bandlaguda, Hyderabad-500 005, Telangana. Changed My Name as JUVERIYA AHMED LAHJI. NT-311820

★I, ASHOK CHAND JAIN (Previous Name), Resident of H.No. 3-12-232, 1st Floor, Opp. Foot Ball Ground, Tirumalagiri, Hyderabad, TS-500 015. Now do hereby declare that henceforth shall be known as ASHOK JAIN (Present Name), S/o. Padam Chand Jain. NT-328954

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205